## <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.29-04-2023 శనివారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 27-04-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/1- ది.18-03-2023 శనివారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/2- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 63వ డివిజన్ నందలి రాజీవ్ నగర్ లో గల వడ్డెర కాలనీ మల్టీపర్పస్ హాలును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.20-07-2022న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.22-07-2022న ప్రజాశక్తి దినపత్రిక సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.11-08-2022న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన ఏకైక టెండరుదారు ఆఫర్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | EMD Rs. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ షేక్ నదీమ్ అహ్మద్, విజయవాడ , సెల్ నెం. 9346231643 | 4,17,990/- | 4,23,786/- | **<u>4,30,000/-</u>** | 1,04,500/- |

శ్రీ షేక్ నదీమ్ అహ్మద్ చే దాఖలు చేయబడిన టెండరు నందు రూ.4,23,786/-లు ఆఫర్ చేసియుండగా బహిరంగ వేలము నందు రూ.4,30,000/-లు హెచ్చు మొత్తమునకు పాడియున్నారు. సదరు మొత్తమును ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.12,010/-లు అదనముగా ఉన్నది. శ్రీ షేక్ నదీమ్ అహ్మద్, విజయవాడ వారు పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున రాజీవ్ నగర్ లో గల వడ్డెర కాలనీ మల్టీపర్పస్ హాలును సంవత్సరమునకు రూ.4,30,000-/లు మరియు అమలులో ఉన్న GST 18% రూ.77,400/-లతో కలిపి రూ.5,07,400/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-111988 – E.No.17001)

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.179, తేది.06-02-2023 వాయిదా వేయడమైనది మరియు స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.198, తేది.18-03-2023 నందు వాయిదా వేయడమైనది)*

3/3- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాంబే కాలనీ 'H' బ్లాక్ కమ్యూనిటీ హాలును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకుగాను ది.12-12-2022న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.13-12-2022న ఆంధ్రప్రభ దినపత్రిక సిటీ ఎడిషన్ నందు ప్రకటన ఇవ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.30-12-2022న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన ఏకైక టెండరుదారు ఆఫర్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి:

| వ.నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసువారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | EMD Rs. | సీల్డు టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ కెంబూరు దుర్గా ప్రసాద్, విజయవాడ. సెల్ నెం. 6301148944 | 3,70,657/- | 92,665/- | 3,75,000/- | 3,80,000/- |

శ్రీ కె.దుర్గాప్రసాద్ చే దాఖలు చేయబడిన టెండరు నందు రూ.3,75,000/-లు ఆఫర్ చేసియుండగా బహిరంగ వేలము నందు రూ.3,80,000/-లు హెచ్చు మొత్తమునకు పాడియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.9,343/-లు అదనముగా వున్నది. శ్రీ కె.దుర్గాప్రసాద్, విజయవాడ వారు పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున వాంబే కాలనీ 'H' బ్లాకు కమ్యూనిటీ హాలును సంవత్సరమునకు రూ.3,80,000/-లు మరియు అమలులో ఉన్న GST 18% రూ.68,400/-లతో కలిపి రూ.4,48,400/-లు చెల్లింపు పద్ధతిపై మూడు సంవత్సరాల కాలమునకు లీజుకు ఇచ్చుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-124426/2016 – E.No.23004)

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.181, తేది.06-02-2023 నందు వాయిదా వేయడమైనది మరియు స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.199, తేది.18-03-2023 నందు వాయిదా వేయడమైనది)*

4/4- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సర్కిల్-II ఏరియాలోని శ్రీ కృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్స్ నందలి 14 షాపుల లీజుకాలము 3 సంవత్సరములు పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజు కాలము 25 సంవత్సరముల లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజు ఆయా షాపుల ఎదురుగా తెలిపిన కాలము నందు లీజు రెన్యువల్ చేయుచూ తీర్మానించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెంబరు నెం. SCR No.79, తేది.10-09-2020 ద్వారా ఆమోదించడమైనది.

| Shop No. | Name of the lessee | Rent before enhancement Rs. | Lease renewal period | Rent enhanced on prevailing rental value Rs. | Rent being paid as per High Court orders Rs. | Rent proposed for enhancement @ 33 1/3% | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| GF9 | G.V. Raghavendra Rao | 1920 | 01-05-2011 to 30-04-2014 | 4448 | 3000 | 2560 | 01-05-2014 to 30-04-2017 | 3413 | 01-05-2017 to 30-04-2020 | 4551 | 01-05-2020 to 30-04-2023 | 6068 |
| GF12 | Jawar Hussain | 1868 | 22-4-2011 to 21-04-2014 | 4448 | 3000 | 2491 | 22-4-2014 to 21-04-2017 | 3321 | 22-4-2017 to 21-04-2020 | 4428 | 22-4-2020 to 21-04-2024 | 5903 |
| FF1 | Mohammad Yousuf | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2014 to 31-12-2016 | 2720 | 01-01-2017 to 31-12-2019 | 3626 | 01-01-2020 to 31-12-2022 | 4835 |
| FF2 | Mohammad Yousuf | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2014 to 31-12-2016 | 2720 | 01-01-2017 to 31-12-2019 | 3626 | 01-01-2020 to 31-12-2022 | 4835 |
| FF8 | P. Babu Rao | 580 | 01-01-2012 to 31-12-2014 | 2350 | 1500 | 773 | 01-01-2014 to 31-12-2016 | 1031 | 01-01-2017 to 31-12-2019 | 1375 | 01-01-2020 to 31-12-2022 | 1833 |
| FF5 | B. Venkata Rao | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2014 to 31-12-2016 | 2720 | 01-01-2017 to 31-12-2019 | 3626 | 01-01-2020 to 31-12-2022 | 4835 |
| FF21 | Y.V.Kishore Babu | 1160 | 01-05-2011 to 30-04-2014 | 4659 | 2500 | 1547 | 01-05-2014 to 30-04-2017 | 2062 | 01-05-2017 to 30-04-2020 | 2749 | 01-05-2020 to 30-04-2023 | 3666 |
| SF18 | B. Narayana Raju | 1150 | 01-01-2012 to 31-12-2014 | 4659 | 3000 | 1533 | 01-01-2014 to 31-12-2016 | 2044 | 01-01-2017 to 31-12-2019 | 2726 | 01-01-2020 to 31-12-2022 | 3634 |
| SF18 | K.Suman | 1150 | 17-8-2012 to 16-08-2015 | 6160 | -- | 1533 | 17-8-2015 to 16-08-2018 | 2044 | 17-8-2018 to 16-08-2021 | 2726 | 17-8-2021 to 16-08-2024 | 3634 |
| FF3 | Md.Yusuf | 1530 | 17-08-2012 to 16-08-2015 | 6160 | -- | 2040 | 17-8-2015 to 16-08-2018 | 2720 | 17-8-2018 to 16-08-2021 | 3626 | 17-8-2021 to 16-08-2024 | 4835 |
| FF4 | Ch.Sridhar | 1530 | 17-8-2012 to 16-08-2015 | 6160 | -- | 2040 | 17-8-2015 to 16-08-2018 | 2720 | 17-8-2018 to 16-08-2021 | 3626 | 17-8-2021 to 16-08-2024 | 4835 |
| SF10 | VVD Srimannarayana | 1150 | 17-8-2012 to 16-08-2015 | 4699 | -- | 1533 | 17-8-2015 to 16-08-2018 | 2044 | 17-8-2018 to 16-08-2021 | 2726 | 17-8-2021 to 16-08-2024 | 3634 |
| FF13 | S.Siva Reddy | 1499 | 01-01-2013 to 31-12-2015 | 6160 | -- | 1999 | 01-01-2016 to 31-12-2018 | 2665 | 01-01-2019 to 31-12-2021 | 3553 | 01-01-2022 to 31-12-2024 | 4737 |
| SF17 | S.V.Subba Reddy | 1150 | 19-11-2012 to 18-11-2015 | 4660 | -- | 1533 | 19-11-2015 to 18-11-2018 | 2044 | 19-11-2018 to 18-11-2021 | 2726 | 19-11-2021 to 18-11-2024 | 3634 |

అందు లీజు రెన్యువల్ కు ప్రతిపాదించిన పై పట్టిక నందలి షాపు నెం.FF1, FF2, FF8, FF5 & SF18 గల షాపుల లీజు రెన్యువల్ కాలము టైపింగ్ ఎర్రర్ కారణముగా తప్పుగా పేర్కొనడమైనది. మరియు షాపు నెం.SF1 కు బదులుగా షాపు నెం.SF18 తప్పుగా పేర్కొనడమైనది.

కావున, సదరు తప్పుగా పేర్కొనిన షాపుల యొక్క లీజు కాలమును సవరించి రెన్యువల్ చేయుటకు ప్రతిపాదించిన షాపుల నెంబర్లు ఈ దిగువ తెలిపిన పట్టికలో తెలియజేయటమైనది.

| Shop No. | Name of the lessee | Rent before enhancement Rs. | Lease renewal period | Rent enhanced on prevailing rental value Rs. | Rent being paid as per High Court orders Rs. | Rent proposed for enhancement @ 33 1/3% | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| FF1 | Mohammad Yousuf | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2015 to 31-12-2017 | 2720 | 01-01-2018 to 31-12-2020 | 3626 | 01-01-2021 to 31-12-2023 | 4835 |
| FF2 | Mohammad Yousuf | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2015 to 31-12-2017 | 2720 | 01-01-2018 to 31-12-2020 | 3626 | 01-01-2021 to 31-12-2023 | 4835 |
| FF8 | P. Babu Rao | 580 | 01-01-2012 to 31-12-2014 | 2350 | 1500 | 773 | 01-01-2015 to 31-12-2017 | 1031 | 01-01-2018 to 31-12-2020 | 1375 | 01-01-2021 to 31-12-2023 | 1833 |
| FF5 | B. Venkata Rao | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2015 to 31-12-2017 | 2720 | 01-01-2018 to 31-12-2020 | 3626 | 01-01-2021 to 31-12-2023 | 4835 |
| SF18 | B. Narayana Raju | 1150 | 01-01-2012 to 31-12-2014 | 4659 | 3000 | 1533 | 01-01-2015 to 31-12-2017 | 2044 | 01-01-2018 to 31-12-2020 | 2726 | 01-01-2021 to 31-12-2023 | 3634 |
| SF1 | K.Suman | 1150 | 17-8-2012 to 16-08-2015 | 6160 | -- | 1533 | 17-8-2015 to 16-08-2018 | 2044 | 17-8-2018 to 16-08-2021 | 2726 | 17-8-2021 to 16-08-2024 | 3634 |

పై పట్టికలో పేర్కొనబడిన Column No.8, 10, 12లలో షాపుల యొక్క లీజు ప్రారంభ తేది ఆయా షాపులకు ఎదురుగా సవరించిన కాలములకు లీజు పొడిగించుటకు మరియు షాపు నెం.SF18 కు బదులుగా షాపు నెం.SF1 గా సవరించుటకు ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N3-137227/2013 - E.No.27652)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.186, తేది.06-02-2023 నందు వాయిదా వేయడమైనది మరియు స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.201, తేది.18-03-2023 నందు వాయిదా వేయడమైనది)***

5/5- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 48వ డివిజన్ నందు గల కొండ ప్రాంతములో బ్రహ్మంగారి మఠం దగ్గర కళ్యాణమండపానికి షెడ్ నిర్మించవలసినదిగా గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు YSR గడప గడపకు పాదయాత్రలో ఆదేశించిన మేరకు అంచనాలు తయారు చేయవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2022-23 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.31,08,000/-లు వచ్చియున్నది.

| ***Sl.No.*** | ***Name of the work*** | ***Estimate Amount Rs. in Lakhs.*** |
|---|---|---|
| 1 | 48వ డివిజన్ నందు గల కొండ ప్రాంతములో బ్రహ్మంగారి మఠం దగ్గర కళ్యాణమండపానికి షెడ్ నిర్మించుట గురించి.<br>Area : 12.00m x 6.00m = 72.00 Sqm | 31.08 |
| | **మొత్తము** | **31.08** |

అంచనా విలువ రూ.31,08,000/- రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-104218/2023)

6/6- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 48వ డివిజన్ నందు గల కొండ ప్రాంతములో తమ్మిన పోతురాజు కమ్యూనిటీ హాలుకు మొదటి అంతస్తు నిర్మించవలసినదిగా గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు YSR గడప గడపకు పాదయాత్రలో ఆదేశించిన మేరకు అంచనాలు తయారు చేయవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2022-23 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.42,45,000/-లు వచ్చియున్నది.

| ***Sl.No.*** | ***Name of the work*** | ***Estimate Amount Rs. in Lakhs*** |
|---|---|---|
| **1** | 48వ డివిజన్ నందు గల కొండ ప్రాంతములో తమ్మిన పోతురాజు కమ్యూనిటీ హాలుకు మొదటి అంతస్తు నిర్మించుట గురించి.<br>Area : 10.50m x 18.00m = 189.00Sqm | 42.45 |
| | **మొత్తము** | **42.45** |

అంచనా విలువ రూ.42,45,000/- రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-104216/2023)

7/7- విజయవాడ నగరపాలక సంస్థ పశ్చిమ నియోజకవర్గం కంసాలి పేట, నైజాం గేట్, పాత RR పేట నుండి ప్రవహించు అవుట్ ఫాల్ డ్రైన్లు మధ్య నియోజకవర్గం పాత రాజ రాజేశ్వరి పేట RCC కల్వర్టు నుండి న్యూ రాజరాజేశ్వరీ పేట రైల్వే గేటుకు సమాంతరముగా కచ్చా డ్రైన్ ద్వారా ప్రవహించి బుడమేరు ప్రవహామునకు కలియును. దక్షిణ మధ్య రైల్వే శాఖ వారు నూతనముగా 3వ ట్రాకు నిర్మాణము జరుపుచున్నందున ప్రస్తుతం ఉన్న కచ్చా డ్రైన్ కు పలు ప్రాంతములలో అంతరాయము ఏర్పడి, కంసాలీ పేట, పాత రాజరాజేశ్వరీ పేట, మరియు న్యూ రాజరాజేశ్వరీ పేట ప్రాంతములు ముంపునకు గురి అగుచున్నవి.

సదరు ప్రాంతమును గౌరవ శాసన సభ్యులు, గౌరవ మేయరు గారు, జిల్లా కలెక్టర్ గారు మరియు నగరపాలక సంస్థ కమీషనర్ గారు పరిశీలించి నూతన డ్రైన్ నిర్మాణమునకు ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

ప్రస్తుతం ఉన్న కచ్చా డ్రైన్ ను అలైన్మెంటు జరిపి రైల్వే శాఖ వారు నిర్మించుచున్న రీటైనింగ్ వాల్ కు సమాంతరముగా నూతన RCC డ్రైన్ నిర్మాణము చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా SOR 2022-23 రూ.49.50 లక్షలకు అంచనా ఖర్చు రూపొందించబడినది.

| S.No. | Name of the Work | EST. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of RCC Storm Water Drain along Railway Track from Old RR peta RCC Railway Box Culvert to New RR Peta Railway Gate in 57th Division. | 49.50 |

పైన తెలుపబడిన పనిని చేపట్టుటకు అంచనా ఖర్చు రూ.49.50 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి మంజూరు చేయవలసినదిగా స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరడమైనది.

(Rc.No. E11-106390/2023)

8/8- గౌరవ కార్పోరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ గారు విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్–1 పరిధి లో ఉన్న 39వ డివిజన్ నందు కొత్తమాసు రాములు వీధిలో క్రొత్త సిమెంట్ రోడ్డు నిర్మించవలసినదిగా కౌన్సిల్ నందు కోరియున్నారు. అందుపై 31-10-22 C.R NO: 406 నందు ఆమోదించబడినది.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనా తయారు చేయగా రూ.40.33 లక్షలు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.40.33 లక్షల రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 39వ డివిజన్ నందు కొత్తమాసు రాములు వీధిలో క్రొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయుట<br>రోడ్డు పొడవు : 350 meters<br>రోడ్డు వెడల్పు : 5.25 meters | 40 .33 |
| | మొత్తము | 40 .33 |

(Rc.E6-101280/2023)

9/9- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో C+G+9 నూతన కార్యాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు అయిన రూ.50.96 కోట్లు నుంచి రూ.800.00 లక్షలు అంచనాతో పునఃప్రారంభించబడింది. సదరు పనిని మెస్సర్స్ సితారాం అండ్ కో, విజయవాడ వారికి అప్పగించడమైనది. సదరు ఏజెన్సీ పనులు చేపట్టి రెండు, మూడో అంతస్తులకు పిల్లర్లు, స్లాబ్‌లను పూర్తి చేయడమైనది. తదుపరి బయటి గోడలు, అధికారులు మరియు ఉద్యోగుల కోసం ఛాంబర్లు ఇంటీరియర్ ఫ్లోరింగ్ మరియు పెయింటింగ్స్, పారిశుధ్యం, నీటిసరఫరా మరియు విద్యుత్ పరికరముల పనులను పూర్తి చేయుటకు రూ:199 లక్షలు మంజూరు చేయబడినది. కానీ ఎయిర్ కండీషనర్లు మరియు వాటికి అవసరమైన వస్తువులను మంజూరైన అంచనాలో చూపబడలేదు. దీనిపై ఉన్నత అధికారుల సూచన మేరకు మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయములో కొత్త కార్యాలయ భవనం యొక్క 2వ అంతస్తు వరకు ఎయిర్ కండీషనర్‌లను ఏర్పాటు చేయవలసినదిగా తెలిపినారు.

దీని ప్రకారము సర్కిల్ ప్రాంతంలో మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయములో కొత్త కార్యాలయ భవనములో 2వ అంతస్తు వరకు ఎయిర్ కండీషనర్‌లను ఏర్పాటు చేయుటకు SSR-2022-23 స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా అంచనా తయారు చేయగా రూ.49,80,000/- (GST @ 18%, QC@1.99%, GST on QC @ 18% మరియు NAC @ 0.1% తో అన్ని పన్నులతో సహా) గా వచ్చినది.

A) 14 HP అవుట్ డోర్ యూనిట్ - 2నెం.లు

B) 16 HP అవుట్ డోర్ యూనిట్ - 3నెం.లు

C) 4 Way Cassette Type 2TR- 5నెం.లు

D) 4 Way Cassette Type 2.6TR – 4నెం.లు

E) 4 Way Cassette Type 3.2TR - 13నెం.లు

F) 4 Way Cassette Type 4 – 4నెం.లు

G) 18 SWG కాపర్ రిఫ్రజెంట్ పైపింగ్ వివిధ పరిమాణాలు – 225 Rmt

H) UPVC డ్రెయిన్ పైపింగ్ వివిధ పరిమాణాలు - 85Rmt మొదలైనవి

పైన తెలిపిన ప్రకారం**"Providing Air conditioner's to 2nd floor of New office Building at Municipal Corporation office in Circle-I area"** పనిని మున్సిపల్ నిధుల నుండి చేపట్టుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,80,000/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల యనభై వేలు మాత్రమే) GST@18%, QC@1.99%, QC on GST@18% మరియు

NAC@0.1%తో అన్ని పన్నులు కలిపి తయారు చేసిన అంచనా మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.E3-106892/2023)

10/10- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 37వ డివిజన్ నందు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమములో భాగముగా గౌరవ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులు, గౌరవ విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ గారు మరియు 37వ డివిజన్ కార్పోరేటర్ గారు గాంధీ పార్కును సందర్శించియున్నారు. అక్కడి ప్రజలు జిమ్ బిల్డింగ్ ను ఆధునీకరించ వలసినదిగా కోరియున్నారు. దానిపై స్పందించిన గౌరవ శాసనసభ సభ్యులు మరియు గౌరవ మేయర్ గారు జిమ్ బిల్డింగ్ ను ఎ.సి. హాల్ క్రింద చేసి క్రొత్త వ్యాయమ పరికరాలను ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించి యున్నారు.

గాంధీ పార్కులోని జిమ్ బిల్డింగ్ ను రిపేర్ చేసి A.C హాలుగా మార్పు చేయుటకు అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Renovation of existing Gym hall to AC Gym hall at Gandhi park in 37th Division in Circle-I area. | 27.35 |

పైన పేర్కొన బడిన అంచనా విలువ రూ.27.35 లక్షలు సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు స్థాయి సంఘము వారి అనుమతి కొరకు ముందుంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-115457/2022)

11/11- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో SHG నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుటకు మరియు వారి ఆర్ధిక స్థితిగతులను అభివృద్ధిపరచుటకు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు 2005 నుండి శిక్షణా కేంద్రము నిర్వహించబడుచున్నది.

బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ నందు నిర్వహించుచున్న శిక్షణా కేంద్రమునకు ఇన్స్పెక్టర్ గా శ్రీ కోలా సత్యనారాయణ రూ.13000/-లు గౌరవ వేతనముతో పనిచేయుచున్నారు. వీరి సేవలను స్థాయి సంఘము తీర్మానము నెం.4/45/2021-2022, ది.19/07/2022 ప్రకారం ది.02-06-2021 నుండి 30-04-2022 వరకు 11 నెలల కాలం పాటు పొడిగించియున్నారు. ఈ కాల పరిమితి ది.30-04-2022 తో ముగిసినది.

శ్రీ కోలా సత్యనారాయణ ఇన్స్పెక్టర్ ది.20-08-2022న తన అర్జీ ద్వారా విజయవాడ చుట్టుగుంట కాంప్లెక్స్ నందు SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటకు రెడీమేడ్ ఫ్యాషన్ డిజైన్ నందు శిక్షణ ఇచ్చుచున్నానని తనను ఇన్స్పెక్టర్ గా ది.02-05-2022 నుండి 31-03-2023 వరకు కొనసాగించవలసినదిగా కోరినారు.

కావున శ్రీ కె. సత్యనారాయణ గారి సేవలను ఒక రోజు అనగా ది.01-05-2022 న నిలుపుదల చేసి మరొక 11 నెలలు కాలము పాటు అనగా ది.02-05-2022 నుండి ది.31-03-2023 వరకు వీరి

కాలపరిమితి పొడిగించుటకు మరియు వారిని కాంట్రాక్టు పద్దతిపై జీతం రూ.13,000/-లు చెల్లించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.యు4-16388/2004)

12/12- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్ –2, పరిధిలో గల సత్యనారాయణపురం, తాడంకి వారి వీధి లోని బ్లాకు నెం.45, NTS No.2829, డోర్ నెం.23-13-16A గల 498.55 చ.గ.లు G.O.Ms.No.257, MA&UD Dept., Dt.28-06-2017 మరియు స్థాయి సంఘం వారి తీర్మానం నెం. 112, Dt.04-04-2016 మరియు కౌన్సిల్ వారి తీర్మానం నెం.77/2015, తేది.09-08-2017 నందు విజయవాడ నగరపాలక సంస్థ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయ సంస్థకు కేటాయించిన స్థలం ఎస్టేట్ సెక్షన్ నందు File No. Rc.No.N5-113458/2016, Dt.13-09-2017 రిజిష్టరు కాబడిన లీజ్ అగ్రిమెంట్ నెం.11994/2017, ది.10-11-2017 తేదిన నగర పాలక సంస్థ వారిచే ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయ సంస్థ వారికి 25 సంవత్సరాల లీజునకు కేటాయించబడినది.

సదరు సంస్థ వారు ప్రజలకు ఆధ్యాత్మిక మరియు రాజయోగ మొదలగు సేవలు ఉచితముగా చేయుచున్నారు. కావున ఆస్థి పన్ను మినహాయింపు కోరియున్నారు.

సదరు ఖాళీ నివేశన స్థలమునకు అస్సెస్మెంటు నెం.1073240775, వార్డు నెం.47 “ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం” పేరున అర్థ సంవత్సరమునకు రూ.29,614/- లు చొప్పున ది.01-04-2018 నుండి ఖాళీ స్థలం పన్ను విధించబడినది. ఖాళీ స్థలము పన్నుగా రూ.29,614/- లు చొప్పున ది.31-03-2019 వరకు చెల్లించినారు. తదుపరి నూతనముగా GF+3 బిల్డింగ్ నిర్మించినందున ది.01-04-2019 నుండి అర్థ సంవత్సరమునకు రూ.72,702/- లు చొప్పున యింటి పన్ను విధించిన పన్ను ది.30-09-2022 వరకు చెల్లించి, ఇంటి పన్ను మినహాయింపు కోరియున్నారు. మరియు సంవత్సరపు లీజు రూ.25,000/-లు చెల్లించి యున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ, టౌన్ ప్లానింగ్ సెక్షన్ వారిచే జారీచేయబడిన బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్స్ నెం. 1073/1799/B/VMC/SAT/2022, తేది.21-09-2022 న సమర్పించడమైనది.

కావున ప్రస్తుతము అమలులో ఉన్న HMC చట్టము లోని 1955 సెక్షన్ 202(b) ప్రకారము మరియు ప్రస్తుతము అమలులో వున్న G.O.Ms.No.198, Dt.24-11-2020 అనుసరించి ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయ స్వచ్ఛంద సంస్థ వారికి ది.01-10-2022 నుండి సాధారణ ఇంటి పన్నుకు మాత్రమే మినహాయింపు ఇస్తూ విధించిన ఇతర పన్నులన్నింటిని చెల్లించే పద్దతిపై, స్థాయి సంఘం వారిని ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.No.A6-125481/2018)

13/13- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A, తేది.15.3.97 ప్రకారం ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A, తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక

ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గేజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్థి పన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి ఇంటి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ ఆధీనము: గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను:

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే గృహము/ఆస్థి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహయింపుకు వర్తించును.

సర్కిల్-3 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములకు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

| S.No. | Ward No. | Asst.No. | Name of Assessee | Tax Rs. |
|---|---|---|---|---|
| 1 | 12 | 1073253007 | B. SUBBAREDDY | 2535 |
| 2 | 13A | 1073112901 | CH. SREEDHAR & PHANI MADHAVI | 2476 |
| 3 | 8 | 1073150694 | GARIMELLA SYAMALA | 361 |
| 4 | 12 | 1073253001 | P. RAMULU | 2381 |
| 5 | 12 | 1073253002 | S.K.C. SUBBARAO | 2414 |
| 6 | 7 | 1073188956 | T. ANIL KUMAR | 147 |
| 7 | 13 | 1073111557 | V. KRISHNA | 4327 |
| 8 | 12 | 1073253203 | V. RAMIREDDY | 2535 |
| 9 | 10 | 1073244138 | M. VIMALA | 6535 |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గేజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5 (ii) ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A12-118283/2020)

14/14- సిస్టర్ మేరీ అన్సెల్లె ఎంసి, మిషనరీస్ ఆఫ్ ఛారిటీ, నిర్మల శిశు భవన్, డోర్ నెం.41-1/2-24/1, ద్వారాకానగర్, కృష్ణలంక, విజయవాడ వారి యొక్క లేఖ యందు నిర్మల శిశు భవనము పేరిట ఛారిటబుల్ ట్రస్ట్ ను పేద పిల్లలకు ఉచిత సేవలు అందించుట జరుగుచున్నదనియు, దానికి

ఏ రకమైనటువంటి ఆదాయ వనరులు లేవనియు మరియు పూర్తిగా దాతల విరాళములతో నడుపు స్వచ్ఛంద సంస్థ అయివున్నందున ది.01-10-2020 సం.నుండి విధించిన ఆస్థిపన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరినారు.

అందు పై రికార్డులు పరిశీలించగా సదరు 22వ వార్డు నందలి నిర్మల శిశు భవన్ గల స్థలమును నిర్మల శిశు భవన్ వారికి 2001 నుండి సెప్టెంబర్ 2020 వరకు రూ.24,000/- లీజుకు యివ్వటమైనది. తదుపరి సదరు స్థలము నందు భవనమును నిర్మించుకొని ఏ విధమైన లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా అనాధ శిశువులకు, వికలాంగ శిశువులకు సేవలు చేయుచున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.361 ప్రకారము 22 వ వార్డు నందలి ఎన్‌టిఎస్ నంబర్ 1793, రెవెన్యూ వార్డ్ నెంబర్ 10, బ్లాక్ నెం.40, ఓల్డ్ ఎన్‌టిఎస్ నెంబర్ 337/1 ఎ వైడ్ డి. 2024 చదరపు గజముల స్థలమును రూ.1/- చదరపుకి. నిర్మల శిశు భవన్ వారికి పరస్పర ఆస్థి బదలాయింపు పద్ధతిపై మరియు సదరు స్థలమును ఉద్దేశించిన ఛారిటబుల్ సేవలకు మాత్రమే ఉపయోగించు విధముగా మరియు ఏ విధమైన హక్కు బదలాయింపు కానీ మరియు ఏ విధమైన సంస్థలకు లీజు యిచ్చుటకు అవకాశము లేని విధముగా సదరు స్థలమును కేటాయింటమైనది.

22వ వార్డు లోని నిర్మల శిశు భవనమునకు అర్ధ సం. నకు అసెస్మెంట్ నెం. 1073247272 ప్రకారము ఆస్థి పన్ను రూ.19,890/-లు ది.01-10-2020 నుండి పన్ను విధించబడినది.

HMC యాక్టు నందలి సెక్షన్ 202 (1)(b) ప్రకారము ఆస్థి పన్ను నుండి జనరల్ టాక్స్ రూ.8938/- మాత్రమే మినహాయింపు చేయవలసియున్నది. మరియు సర్వీస్ టాక్స్ రూ.10,952/- చెల్లించవలసియున్నది.

కనుక HMC Act 1955, Sec.202 (1) b ప్రకారము నిర్మల శిశు భవనము వారికి విధించిన ఆస్థి పన్ను మొత్తము అనగా రూ.19,890/-లు నుండి జనరల్ టాక్స్ 8,938 ను మినహాయించుచు మరియు నిర్మల శిశు భవన్ వారి నిరాపేక్ష సేవలను దృష్టిలో ఉంచుకొని మరియు కుల మత భేదములకు అతీతముగా వారు చేయు సేవలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన సర్వీస్ ఛార్జీలు రూ.10,952/-లు శిశు భవన్ వారు కోరిన విధముగా మినహాయించుటకు గాను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి తీర్మానము నెంబరు.137, తేది.10-02-2021 నందు ఆమోదించినారు.

MA & UD Department వారు G.O.Ms.No.47, dt.10-04-2023 నాటి ఉత్తర్వుల నందు నిర్మల శిశు భవనమునకు సంబంధించిన ఆస్థి పన్ను మొత్తము ది.01-10-2020 నుండి మినహాయింపు యిచ్చుచు అప్పటి నుండి సదరు ఆస్థి కి గల బకాయిలను రద్దు చేయవలసినదిగా కోరుతూ ఉత్తర్వులు జారీ చేసినారు.

రికార్డు ప్రకారము సదరు ఆస్థికి అర్ధ సంవత్సరము పన్ను రూ.19,890/- కలదు. సదరు ఆస్థికి 2021-2022/1 నుండి 2023-2024/2 వరకు అసలు రూ.1,19,340/- వడ్డీ రూ.13,894/-లు బకాయి కలదు. G.O.Ms.No.47, dt.10-04-2023 నాటి ఉత్తర్వుల ప్రకారము సదరు ఆస్థికి గల పన్ను బకాయిలు ది.13-4-2023న రద్దు చేయటమైనది.

కావున అసెస్మెంట్ నెం.1073247272 గల ఆస్థికి ది. 01-10-2020 నుండి మొత్తము పన్ను మినహాయింపు యిచ్చినట్లు గాను సదరు ఆస్థికి గల బకాయిలు 2021-2022/1 నుండి 2023-2024/2 వరకు నమోదైన అసలు రూ.1,19,340/- వడ్డీ రూ.13,894/- మొత్తము రూ.1,33,234/-లు బకాయి రద్దు చేసినందున సదరు ఆఫీసు వారి చర్యను ర్యాటిపై చేయుటకు స్థాయి సంఘం వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.A13-121651/2021)

15/15- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-03-2023 నుండి ది.31-03-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**ది.29-04-2023వ తేదీ శనివారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

16/16- విజయవాడ నగరపాలక సంస్థ న్యూ రాజరాజేశ్వరీ పేట కమ్యూనిటీ హాలు భవనమును అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ గా వినియోగించుకొనుటకు నెలకు అద్దె రూ.33,210/-లు (GST @ 18% మినహాయించి) చెల్లించు షరతుపై ది.24-01-2020 నుండి 23-01-2023 వరకు 3 సంవత్సరముల కాలమునకు పోలీస్ డిపార్టుమెంటు వారికి లీజు పొడిగించుచూ తీర్మానించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.299, ది.07-10-2017ను చదవడమైనది.

న్యూ రాజరాజేశ్వరీ పేట కమ్యూనిటీ హాలు భవనమును అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ గా వినియోగించుకొను నిమిత్తము మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.24-01-2014 నుండి 23-01-2017 వరకు రూ.7,395/-లు మరియు అమలులో వున్న సర్వీస్ టాక్స్ కలిపి చెల్లించు పద్ధతిపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.47/1597, ది.23-01-2014 ననుసరించి పోలీస్ డిపార్టుమెంటు వారికి కేటాయించడమైనది. తదుపరి, G.O.Ms.No.37 ఫైనాన్సు డిపార్టుమెంటు, ది.07-03-2016 ప్రకారము చదరపు అడుగునకు రూ.15/-లు చొప్పున లెక్కించి నెలసరి అద్దెను రూ.33,210/-లకు పెంచుచూ మరియు అమలులో వున్న 18% GSTతో కలిపి చెల్లించు పద్ధతిపై మరియొక 3 సం.లకు అనగా ది.24-01-2017 నుండి 23-01-2020 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.229, ది.07-10-2017 ననుసరించి లీజును పొడిగించడమైనది. ఆ తదుపరి, Ministry of Finance (Department of Revenue) New Delhi వారి Notification No.12/2017, Central Tax (Rate) of Government of India, Dt.28-06-2017 ప్రకారము GST పై మినహాయింపు ఉన్నందున, పోలీస్ డిపార్టుమెంటు వారు చెల్లించుచున్న GSTని మినహాయించుచూ నెలసరి అద్దె రూ.33,210/-లు చెల్లించు పద్ధతిపై మరియొక మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.24-01-2020 నుండి 23-01-2023 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.35, ది.22-06-2020 అనుసరించి లీజును పొడిగించడమైనది.

G.O.Ms.No.37, ఫైనాన్సు డిపార్టుమెంటు, ది.07-03-2016 ప్రకారము ప్రతి రెండు సంవత్సరములకు ప్రస్తుతం చెల్లించుచున్న అద్దెపై 5% పెంచవలసియున్నది. కావున, న్యూ రాజరాజేశ్వరీ పేట కమ్యూనిటీ హాలు భవనమునకు పోలీస్ డిపార్టుమెంటు వారు చెల్లించుచున్న నెలసరి అద్దె రూ.33,210/-లను ఈ క్రింద చూపిన విధముగా పెంచవలసియున్నది.

| | | |
|---|---|---|
| చెల్లించిన అద్దె ది.24-01-2017 నుండి 23-01-2019 | - | Rs.33,210/- |
| 5% పెంపుదల | - | Rs. 1,661/- |
| ది.24-01-2019 నుండి 23-01-2021 (2 సం.లు) | - | Rs.34,871/- |
| 5% పెంపుదల | - | Rs. 1,744/- |
| ది.24-01-2021 నుండి 23-01-2023 (2 సం.లు) | - | Rs.36,615/- |
| 5% పెంపుదల | - | Rs. 1,831/- |
| ది.24-01-2023 నుండి | - | Rs.38,446/- |

కావున, న్యూ రాజరాజేశ్వరీపేట కమ్యూనిటీ హాలు భవనమును పోలీసు డిపార్టుమెంటు వారికి మరియొక మూడు సంవత్సరములకు అనగా ది.24-01-2023 నుండి 23-01-2026 వరకు నెలసరి అద్దె రూ.38,446/-లు చెల్లించు పద్ధతిపై మరియు ప్రతి రెండు సంవత్సరములకు చెల్లించుచున్న అద్దెపై @ 5% పెంపుదలతో లీజును పొడిగించుటకు మరియు పెంచిన నెలసరి అద్దెకు సంబంధించిన బకాయిలను వసూలు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-134608/2010)

17/17- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కృష్ణలంక, రాణీగారితోట నందలి సిమెంట్ గోడౌన్ నందలి షాపు నెం.1 మరియు 3 షాపులను లీజుకు కేటాయించుటకు ది.03-04-2023న వార్తా దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.13-04-2023న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా షాపు నెం.1 మరియు 3లకు సింగిల్ టెండర్లు దాఖలు అయినవి. షాపుల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 1 | బేధపూడి జనార్ధనరావు | 79,812/- | 1,00,000/- | 90,000/- | 19,953/- | 2,217/- |
| 2 | 3 | బేధపూడి జనార్ధనరావు | 1,26,756/- | 1,50,000/- | 1,40,000/- | 31,689/- | 3,521/- |

సీల్డ్ టెండర్లు పరిశీలించగా షాపు నెం.1నకు శ్రీ బేధపూడి జనార్ధనరావు గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మొత్తము కంటే అధికముగా రూ.20,188/-లు కోట్ చేసినారు. షాపు నెం.3నకు శ్రీ బేధపూడి జనార్ధనరావు గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ కంటే అధికముగా రూ.23,244/-లు కోట్ చేసియున్నారు.

పై పట్టికలో చూపబడిన షాపులకు సీల్డ్ టెండరులో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన సింగిల్ టెండరుదారులు మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 3 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున వసూలు చేసిన తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి, Column No.8లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-112820/2016 – E.No.49537)

18/18- విజయవాడ నగర పాలక సంస్థ 43వ వార్డు ఊర్మిళా సుబ్బారావు నగర్ నందు గల ఖాళీ స్థలము నందు భవన్ వ్యర్థములు మరియు గోతులతో వున్నది. ఆ గోతుల నందు పందులు చేరి ఆ చుట్టూ ప్రక్క ప్రజలకు అసౌకర్యముగా వున్నది. గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారిని GGMP నందు ప్రజలు ఆ స్థలమును అభివృద్ధి చేయవలసినదిగా కోరియున్నారు. సదరు గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారు ఈ స్థలమును లెవెల్ చేసి స్థలము చుట్టూ ప్రహరీ గోడను నిర్మించవలసిందిగా కోరియున్నారు.

అందుపై, సదరు ప్రహరీ గోడను నిర్మించుటకు అంచనాలను SSR 2022-2023తో ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| *Sl. No.* | *Name of the work* | *Estimate Amount Rs. In Lakhs* |
|---|---|---|
| 1 | Construction of compound wall in vacant site in Urmila Subba Rao nagar, 43rd ward in Circle-I area. | 49.50 |

కావున పైన తెలిపిన పనికి అగు ఖర్చు రూ.49.50 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు వుంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-107166/2023)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: -29-04-2023**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.29-04-2023 శనివారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.29-04-2023న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/1 | ధృవీకరించడమైనది. |
| 2/2 | ఆమోదించడమైనది. |
| 3/3 | ఆమోదించడమైనది. |
| 4/4 | ఆమోదించడమైనది. |
| 5/5 | ఆమోదించడమైనది. |
| 6/6 | ఆమోదించడమైనది. |
| 7/7 | ఆమోదించడమైనది. |
| 8/8 | ఆమోదించడమైనది. |
| 9/9 | ఆమోదించడమైనది. |
| 10/10 | ఆమోదించడమైనది. |
| 11/11 | ఆమోదించడమైనది. |
| 12/12 | ఆమోదించడమైనది. |
| 13/13 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 14/14 | ర్యాటిఫై చేయటమైనది. |
| 15/15 | రికార్డు చేయడమైనది. |
| | **Additional Agenda** : |
| 16/16 | ఆమోదించడమైనది. |
| 17/17 | ఆమోదించడమైనది. |
| 18/18 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,

స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,

విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

## 1.03.2023 నుండి 31.03.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక (3)

| వ.నెం. | జమలు | మొత్తం (రూ ) |
|---|---|---|
| 1 | పన్నులు | 59,09,22,322 |
| 2 | ఇతర పన్నులు | 7,17,08,955 |
| 3 | వృత్తి పన్ను | 1,54,97,493 |
| 4 | ఇతరములు | 56,26,506 |
| | **మొత్తం** | **68,37,55,276** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 11,33,06,237 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 21,33,072 |
| 3 | జీత భత్యములు | 48,15,280 |
| 4 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 43,20,001 |
| 5 | ఇ పి ఎఫ్ & ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 3,57,908 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 60,33,899 |
| 7 | వాహనముల అద్దె చెల్లింపులు | 18,05,380 |
| 8 | వెహికల్ స్పేర్ పార్ట్స్ & మరమ్మత్తులు | 5,14,064 |
| 9 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 17,25,876 |
| 10 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 71,01,559 |
| 11 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 10,62,900 |
| 12 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 32,21,221 |
| 13 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 85,298 |
| 14 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 40,000 |
| 15 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 22,40,653 |
| 16 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 22,610 |
| 17 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 8,55,183 |
| 18 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 1,86,200 |
| 19 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,76,350 |
| 20 | లీగల్ సెల్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,36,400 |
| 21 | రెవెన్యూ సెక్షన్ "సీ" బిల్లులు | 3,00,000 |
| 22 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 9,24,666 |
| 23 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ "సీ" బిల్లులు | 91,694 |
| 24 | "సి" సెక్షన్ "సీ" బిల్లులు | 7,080 |
| 25 | ఆర్. ఎఫ్.ఓ "సీ" బిల్లులు | 2,25,000 |
| 26 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 3,80,039 |
| 27 | టెలిఫోన్ బిల్లులు | 2,67,908 |
| 28 | టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు | 7,00,000 |
| 29 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,67,29,278 |
| 30 | పెట్రోల్ కొనుగోలు | 13,50,960 |
| 31 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,76,582 |
| 32 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 6,24,976 |
| 33 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 18,33,344 |
| 34 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 2,90,269 |
| 35 | గౌరవ వేతనము | 4,35,200 |
| 36 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 2,33,55,000 |
| | | **19,82,32,087** |

(4)

విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో March, 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు

| వ.నెం. | వివరములు | మొత్తం (రూ) |
|---|---|---|
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 9,09,12,737 |
| | **మొత్తము** | **9,09,12,737** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ, 27/4/23
విజయవాడ నగరపాలక సంస్థ.

27/04/23
M3
supdt
27/4/23

ఎజెండా లోని 15/15 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.03.2023 నుండి 31.03.2023 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1.3.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.3.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 8,93,10,445 | 54,87,72,328 | 63,80,82,773 | 19,82,32,087 | 43,98,50,686 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,33,04,842 | 69,44,054 | 5,02,48,896 | 51,96,699 | 4,50,52,197 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 25,62,32,631 | 13,49,82,948 | 39,12,15,579 | 9,09,12,737 | 30,03,02,842 |
| 3 | **అమృత్ పథకము** | 0 | | 0 | | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 32,70,68,382 | 0 | 32,70,68,382 | 6,62,87,125 | 26,07,81,257 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 242,67,75,726 | 0 | 242,67,75,726 | 0 | 242,67,75,726 |
| 6 | **ఇతర ఫండ్స్** | | 0 | | 0 | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,42,755 | 0 | 4,42,755 | 0 | 4,42,755 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,45,309 | 0 | 4,45,309 | 0 | 4,45,309 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 1,77,451 | 0 | 1,77,451 | 0 | 1,77,451 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,59,020 | 0 | 2,59,020 | 0 | 2,59,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 13,17,54,805 | 0 | 13,17,54,805 | 1,99,32,000 | 11,18,22,805 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,93,370 | 0 | 45,93,370 | 0 | 45,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.03.2023 నుండి 31.03.2023 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (2)

| వ. సెం. | వివరములు | 1.3.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.3.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 25,35,899 | 0 | 25,35,899 | 0 | 25,35,899 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 31,46,000 | 0 | 31,46,000 | 0 | 31,46,000 |